కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్: హుజూరాబాద్, చొప్పదండి, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని వదిలేశారని కొనియాడారు. తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించేలా శాసన సభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. పండ్లు పంపిణీ చేశారు. నేత కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


హుజూరాబాద్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు


చొప్పదండిలో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, పద్మశాలీ సంఘం నాయకులు


రామడుగు: వెలిచాల పద్మశాలీ సంఘంలో నివాళి అర్పిస్తున్న సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రభాకర్‌రావు


గంగాధర: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు


శంకరపట్నం: చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మండల పరిషత్ ఉద్యోగులు


గన్నేరువరం తహసీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి


ఇల్లందకుంట మండల కేంద్రంలో లక్ష్మణ్ బాపూజీ జయంతిలో కాంగ్రెస్ నాయకులు


ఇల్లందకుంట: కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీడీవో పుల్లయ్య


సైదాపూర్: మండల కేంద్రం వెన్కెపల్లి-సైదాపూర్ జంట గ్రామాల ప్రధాన కూడలి కూరగాయల మార్కెట్ చౌరస్తా నడిబొడ్డున తాగునీటి నల్లా పైపు పగిలి నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. రెండు నెలలు గడుస్తున్నా పంచాయతీ సిబ్బంది మరమ్మతు పనులు చేయించడంలేదని మార్కెట్‌కు వచ్చే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో పారిశుధ్యం పడకేసినా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
భూక్యా యాదగిరి, ఎంపీడీవో,ప్రత్యేక అధికారి సైదాపూర్ : 99499 27547

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

క్లుప్తంగా

ఓపెన్ జిమ్‌కు భూమిపూజ

చిగురుమామిడి: చిగురుమామిడి, బొమ్మనపల్లి గ్రామాల్లో ఓపెన్ జిమ్‌ల కోసం అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు శుక్రవారం భూమి పూజ చేశారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ ఎం రమేశ్, ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పీఆర్ ఏఈ నిరంజన్ రెడ్డి, కార్యదర్శులు రమేశ్, రమణారెడ్డి, పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి ప్రవీణ్‌కుమార్, మహిళామండల అధ్యక్షురాల స్వప్న, నాయకులు పాల్గొన్నారు.

బొడ్డు సునీల్‌కు సన్మానం

గన్నేరువరం: మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొడ్డు సునీల్‌ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం మండల కేంద్రంలో సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. విజేందర్, న్యాత జీవన్, శ్రీనివాస్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి


పరిచయం చేసుకుంటున్న ఎంఈవో రాములు

ఇల్లందకుంట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ పుల్లయ్య, సభాఅధ్యక్షుడిగా ఎంఈఓ రాములు వ్యవహరించారు. పోటీల్లో 16 మండలాల్లోని 17 సంవత్సరాలలోపు బాలబాలికలు పాల్గొంటారని తెలిపారు.

రేషన్ డీలర్లను నియమించాలి


వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

గన్నేరువరం: మండలంలో రేషన్ డీలర్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు శుక్రవారం తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ గ్రామాల్లో రేషన్ కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇన్‌చార్జి డీలర్లు సమయపాలన పాటించడం లేదన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మండల యూత్ కార్యదర్శి ఆంజనేయులు, మల్లయ్య, నయూమ్, రాపోలు రాయమల్లు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



గంగాధర: మండలంలోని చర్లపల్లి(ఆర్)లోని రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారింది. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతుండగా సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడంతో గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు, న్యాయవాది ఎట్టెపు కనకయ్య సొంత ఖర్చులతో గుంతల్లో మట్టిపోయించి చదును చేయించాడు. కనకయ్యను గ్రామస్తులు అభినందించారు.

ప్రతీ ఎకరాకు సాగునీరందిస్తాం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి: నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని గుమ్లాపూర్ శివారులో మోతె కాలువల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోతె రిజర్వాయర్‌కు ప్రత్యామ్నయంగా చేపట్టిన మోతె కాలువల పనులను త్వరగా పూర్తి చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని, కాలువల కోసం భూమి ఇచ్చిన రైతుల త్యాగాలు మరిచిపోలేనివని, రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, చొప్పదండి, రామడుగు మండలాల ప్రజలు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బహుమతులందిస్తున్న ప్రిన్సిపాల్ ఇందిరాదేవి, జమ్మికుంటలో వైస్ ప్రిన్సిపాల్ ఓదెల్‌కుమార్, లెక్చర్స్..

ప్రపంచ పర్యాటక దినోత్సవం

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి మాట్లాడుతూ... భారతదేశం పర్యాటక రంగంలో దూసుకెళ్తుందని, దేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. అనంతరం చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ సుమలత విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అకడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, ఐక్యుఏసీ. సమన్వయకర్త డాక్టర్ రేణుక, అధ్యాపకులు ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఓదెల్‌కుమార్ అధ్యక్షతన యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. పర్యాటక రంగంలో యువత నైపుణ్యం పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. పర్యాటక రంగంపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్రం, అధ్యాపకులు ఈ.రవి, కె.రవీందర్, మాధవ, రాజ్‌కుమార్, రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వైద్యపరీక్షలు

జమ్మికుంట: మండలంలోని వావిలాల ఖాదీ బండారు కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు వావిలాల పీహెచ్‌సీ సిబ్బంది డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 53మందికి వైద్య పరీక్షలు చేసి ముగ్గురుని ఆరోగ్య పరీక్షల నిమిత్తం జిల్లా హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. కార్మికులకు రెండు లక్షల బీమా పత్రాలు, గ్లౌజ్, బూట్లు పంపిణీ చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. యూనిసెఫ్ డైరెక్టర్ కిషన్, ఎంపీడీవో భీమేశ్, సీడీపీవో సుగుణ, స్పెషల్ ఆఫీసర్ నవీన్, ఎంపీవో వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్‌రెడ్డి, ప్రతాప్, ఖాదీ మేనేజర్ శ్రీనివాస్, వీఎల్‌పీవో శ్రీనివాస్, వైద్యులు కార్తీక్, విజయ్‌కుమార్, సూపర్‌వైజర్లు సదానందం, కుసుమ కుమారి, పద్మ ఏఎన్‌ఎంలు రమ,హైమావతి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.


పారిశుధ్య కార్మికులకు హెల్త్ కార్డులు అందజేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీపీ మల్టీ పర్పస్ వర్కర్స్‌కు డాక్టర్లు ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం హెల్త్ కార్డులు అందజేశారు. ఆయా గ్రామాల్లోని విడతల వారీగా పరీక్షలు చేయనున్నామని వైద్యులు వెల్లడించారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో సతీశ్, ప్రత్యేకాధికారి కనకయ్య ఉన్నారు.

ఆరోగ్యం, పారిశుధ్యానికి ప్రాధాన్యం


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గందె రాధిక

హుజూరాబాద్: పట్టణ ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. శుక్రవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 24 అంశాల ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్‌రెడ్డి, టీపీవో బషీర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సంధ్యారాణి, సాంబరాజు, కిషన్, కౌన్సిలర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

వాడీవేడీగా సహకార సంఘాల సమావేశాలు

శంకరపట్నం: సహకార సంఘాల సమావేశాలు వాడీవేడిగా జరిగాయి. మెట్‌పల్లి సహకార సమావేశం మొలంగూర్ గోదాం, గద్దపాక సహకార సంఘం సమావేశం రాజాపూర్ క్యాష్ కౌంట్ ఆవరణల్లో శుక్రవారం విండో చైర్మన్లు సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆముదాలపల్లి డీజీల్‌బంక్‌లో గ్రానైట్‌క్వారీ బకాయి రూ.2.40 లక్షలు వసూలు ఎందుకు చేయలేదని సభ్యులు ప్రశ్నించారు. యూరియా నిల్వ లేక ప్రైవేట్ దుకాణాల్లో కొనుక్కున్నామని, రైతులను సభ్యులుగా చేర్చుకోవాలని సమస్యలు లేవనెత్తారు. సభ్యులుగా చేర్చుకునేందుకు తీర్మానం చేయాలని సీఈవో సదయ్యను చైర్మన్ సంజీవరెడ్డి ఆదేశించారు. రైతులకు సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు చైర్మన్లు తెలిపారు. సభ్యుల సహకారంతో సంఘాలు లాభాల బాటలో ఉన్నాయన్నారు. సీఈ వోలు శ్రీనివాస్, సదయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సమాచారం

హుజూరాబాద్ సబ్ కోర్టు పీపీగా రాజిరెడ్డి

హుజూరాబాద్: హుజూరాబాద్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి(సబ్‌కోర్టు) అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మండలంలోని కనుకులగిద్దెకు చెందిన గౌరు రాజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్టులో అడిషనల్ పీపీగా ఉన్న శరత్‌ను పదోన్నతిపై కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టుకు బదిలీ చేశారు.

బాధ్యతలు స్వీకరణ

గన్నేరువరం: గన్నేరువరం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం రామయ్య మండల విద్యాధికారిగా శుక్రవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. హెచ్‌ఎంలు, టీచర్ల సహకారంతో మండలాన్ని విద్యాపరంగా ఆదర్శవంతంగా చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జంగపల్లి హైస్కూల్ హెచ్‌ఎం శారధ, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా..


బాధ్యతలు స్వీకరిస్తున్న బొమ్మరవేణి తిరుమల

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బొమ్మరవేణి తిరుమలతిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్‌గా సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లుగా నారాయణ, బాబు, కనకయ్య, ఏల్లయ్య, శంకరయ్య, వేణుగోపాల్‌రెడ్డి, రాజశేఖర్,లక్ష్మణ్, కుమారస్వామి, రాజేశం, మల్లేశం, సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. రైతులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్‌తో పాటుగా డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, అధికారులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: గట్టుదుద్దెనపల్లి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గట్టుదుద్దెనపల్లి శంషాబాద్ గ్రామాలకు శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని ఏఈ ఎం. రమేశ్ తెలిపారు. నేషనల్ హైవే పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేబీస్ నివారణ టీకాలు

రామడుగు: మండల కేంద్రంలోని పశువైద్యశాలలో 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబీస్ నివారణ టీకాలు వేయనున్నామని మండల పశువైద్యాధికారి ఈ.అనిల్‌కుమార్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు.

శంకరపట్నం: మొలంగూర్ పశువైద్యశాలలో రేబీస్ నివారణ టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి మాధవరావు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

● నిధులు మంజూరు చేయాలని వినతి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం-చెర్లపల్లి గ్రామాల మధ్య బీటీరోడ్డు, వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయా గ్రామస్తులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

● సిర్సపల్లిలో తనిఖీలు

హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట: తెలంగాణ వైద్య మండలి పరిషత్ మెంబర్, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ నరేశ్‌కుమార్ వివిధ మండలాల్లోని గ్రామాలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఆర్‌ఎంపీలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మందులు అందిస్తున్నట్లు వెల్లడైంది. వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వైద్య మండలి చైర్మన్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ప్రభుత్వ బంధనలకు విరుద్ధంగా పనిచేసినట్లు విచారణలో నిజం తేలితే ఆర్‌ఎంపీలపై ఎన్‌ఎంసీ యాక్ట్ కింద కేసు నమోదు చేయనున్నామని వివరించారు.

● చేనేత కార్మికుల కూలీ రేట్లు పెంచాలి

హుజూరాబాద్: చేనేత సంఘాలలో పనిచేసే కార్మికుల కూలీరేట్లను పెంచాలని టీఎస్‌సీవో డీఎన్‌వో జనార్దన్, డీవో సంతోశ్‌కుమార్, అజార్, పహాట్, కేడీసీసీ బ్యాంక్ మేనేజనర్ శ్యాంసురేందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రాజయ్య, చేనేత సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్ పలువురు అన్నారు. శుక్రవారం పట్టణంలోని చేనేత సంఘం ఆవరణలో నిర్వహించిన చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి విక్రయ సంఘం మహాసభలో మాట్లాడారు.

● బీమా చెక్కు అందజేత

గంగాధర: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్‌కుమార్ సూచించారు. మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన రావుల లచ్చగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోస్టాఫీస్‌లో ప్రమాద బీమా చేసుకోగా రూ.పదిలక్షల చెక్కు మంజూరైంది. గంగాధరలో శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.

● సమస్యలను పరిష్కరించాలి

జమ్మికుంట: పట్టణంలోని 26వ వార్డులో వర్షం పడితే కాలనీలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు, పాలకవర్గం సమస్యను వెంటనే పరిష్కరించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ నాయకులు వార్డులోని సమస్యలను పరిశీలించారు. ప్రజాసమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

● పోపా సంయుక్త కమిటీ సమావేశం

జమ్మికుంట: పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో శుక్రవారం జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండల పోపా(పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) కమిటీ సంయుక్త సమావేశం అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పోపా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలు సత్యనారాయణ హాజరై మాట్లాడారు. కమిటీ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీకి సిద్ధంగా ఉన్నామని, నాలుగు జిల్లాల్లో ఉపాధ్యాయుల మద్దతు ఉందని, పద్మశాలీలు, బీసీవర్గాల ప్రతినిధిగా ఉపాధ్యాయ మేధావుల పక్షాన నిలుస్తామని పోపా కమిటీ సభ్యులు, సంఘాలు సహకరించాలని కోరారు. అనంతరం సత్యనారాయణను శాలువాతో సన్మానించారు.

● కరీంపేటలో వైద్య పరీక్షలు

శంకరపట్నం: మండలంలోని కరీంపేట గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి శ్రావణ్ తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న 53 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీకేంద్రంలో జరిగిన శుక్రవారం సభలో మండల ప్రత్యేక అధికారి నాగార్జున, సూపర్‌వైజర్లు కవిత, స్రవంతి పాల్గొన్నారు.

● అవగాహన

సైదాపూర్: కుక్కలు, కోతుల దాడి, నివారణ, చికిత్స సంబంధిత అంశాలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మండల ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం ఫారెస్టు స్పెషల్ ఆఫీసర్ సౌమ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దాడుల నుంచి రక్షణ, జాగ్రత్తలను వివరించారు

● ఆర్థికసాయం

ఇల్లందకుంట: బూజునూరు గ్రామంలో నాగపూరి సరోజన అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా శుక్రవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావనివెంకటేష్ రూ.ఐదువేలు మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మండల పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం పరామర్శించారు. అనంతరం నిత్యావసర సరుకులు అందించారు.

● బియ్యం అందజేత

మానకొండూర్: మండల కేంద్రానికి చెందిన కొండ్ర ప్రహర్ష(24) ఇటీవల మృతి చెందగా అనాథలైన పిల్లలకు శుక్రవారం పలువురు జర్నలిస్టులు యాభై కిలోల బియ్యం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. పిల్లలు శ్రేయస్సు కోసం దాతలు ముందుకు వచ్చిసాయం చేయాలని కోరారు.

క్రైం వార్తలు

కోతిని తప్పించబోయి ఆటోబోల్తా

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం శివారులో శుక్రవారం కరీంనగర్-వరంగల్ రహదారిపై కోతిని తప్పించే ప్రయత్నంలో ఆటో బోల్తాపడింది. హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆటో కేశవపట్నం శివారులో రాగానే కోతులు రోడ్డుపైకి రావడంతో వాటిని తప్పించే క్రమంలో ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు కాగా ఓ కోతి చనిపోయింది. రోడ్డుపై వెళ్లేవారు బోల్తాపడిన ఆటోను పైకి లేపి డ్రైవర్‌ను మరో వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

తిమ్మాపూర్: పాత కక్షలతో ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన మండలంలోని కొత్తపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం పెద్దతూండ్ల గ్రామానికి చెందిన కందుగుల శ్రీనివాస్ అతని స్నేహితుడు మధుతో కలిసి చిగురుమామిడి మండలం రామంచకు ద్విచక్రవాహనంపై వచ్చి తిరిగి వెళ్తుండగా రామంచకు చెందిన వనాల శ్రీనివాస్, గొట్టిపర్తి రవిగౌడ్, మెరుగు రమేశ్‌గౌడ్, అంబిగాల శ్రీనివాస్ మరికొంతమందితో కలిసి కర్రలు, రాళ్లతో దాడిచేశారు. ఘటనలో మధు తప్పించుకోగా శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాస్ సోదరుడు కందుగుల రాజశేఖర్ ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్‌ఎండీ ఎస్సై వివేక్ తెలిపారు.

వైన్స్ నిర్వాహకులతో వాగ్వాదం

జమ్మికుంట: బీరుబాటిళ్లలో చెత్త వచ్చిదని వైన్స్ నిర్వాహకులతో కొందరు వాగ్వాదానికి దిగిన సంఘటన నాగంపేటలోని ఓ వైన్స్ షాపు వద్ద చోటు చేసుకుంది. షాపు నిర్వాహకులు వేరే బీరు బాటిళ్ల ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

అన్నప్రాసన, సీమంతం



చొప్పదండి/గంగాధర/ఇల్లందకుంట/గన్నేరువరం: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వివిధ మండలాల్లోని ఆయా గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సామూహిక సీమంతానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి హాజరయ్యారు. ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్టు తరుపున సీమంతం చేశారు.